క్లుప్తంగా

కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులతో హెచ్‌ఎం

భువనగిరి : హైదరాబాద్‌లోని నాచారంలో ఈ నెల 13,15వ తేదీల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్ తైక్వాండో చాంపియన్ షిప్–24 పోటీల్లో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పతకాలు సాధించిన పాతిమా, రిషిక్, చేతన్‌బాల, హరిశంకర్, విఘ్నేష్, హర్షవర్ధన్‌ను పాఠశాల హెచ్‌ఎం రఘు అఖిల అభినందించారు. కార్యక్రమంలో కోచ్ రాధ మాస్టర్ ఉన్నారు.

ఉపాధ్యాయ దంపతులకు సన్మానం


రజియా, ఖయ్యూం దపంతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రామన్నపేట : నలభైఏళ్లు ఉపాధ్యాయులుగా పనిచేసి మాసాంతంలో రిటైర్డ్ కానున్న ఖయ్యూం, రజియా ఉపాధ్యాయ దంపతులను శనివారం మండల బయోసైన్స్ టీచర్లు ఘనంగా సన్మానించారు. మునిపంపులలో జరిగిన రామన్నపేట, వలిగొండ మండలాల బయోసైన్స్ టీచర్ల కాంప్లెక్స్ సమావేశంలో వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ స్వామి బాసరాజు యాదగిరి, రిసోర్స్‌పర్సన్ నీలం శేఖర్, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుభాన్, వీరస్వామి, స్వర్ణ, అనురాధ, శేఖర్‌రెడ్డి, మంజుల, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సావిత్రి, గీత, జరీనా, క్రాంతి, రమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

భువనగిరిటౌన్: సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శనివారం 12వ రోజుకు చేరింది. దాండియా ఆడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి, భాస్కర్, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, కృష్ణ, సంజీవ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

చౌటుప్పల్ రూరల్: వనపర్తిలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు అండర్–14 విభాగంలో చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని ఎం.ప్రణీత ఎన్నికైంది.అదేవిధంగా సీఎం కప్ జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో చిన్నకొండూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు చెక్క శివాని,బి.మహాలక్ష్మీ సత్తా చాటి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.యాదగిరిరెడ్డి,ఉపాధ్యాయులు అభినందించారు.

జైని మల్లయ్యకు నివాళి

భువనగిరిటౌన్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జైని మల్లయ్య గుప్తా వర్ధంతి శనివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సోమన సబిత, పుట్ట రమేష్, బద్దం వెంకటరెడ్డి, ఎండి బాబా, నాగపురి, యాదగిరి ఉన్నారు.

పోషకాహార వారోత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషకాహార వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి విద్యార్థులు తయారు చేసి తీసుకొచ్చిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నిత్యం తీసుకునే మంచి ఆహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు.

ఈజీఎస్ పనులపై గ్రామ సభలు

ఆత్మకూరు(ఎం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని పల్లెర్ల, రహీంఖాన్‌పేట గ్రామాల్లో 2023–24 సంవత్సరంలో చేపట్టిన పనులపై శనివారం గ్రామ సభలు నిర్వహించారు. సామాజిక తనిఖీ నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ బి. రమేష్, ఎస్‌ఆర్‌పీ గంగరాజు, పంచాయతీ కార్యదర్శులు నరేష్, స్వాతి పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని లింగరాజుపల్లిలో మూతబడిన పాఠశాలను ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మిర్యాల దామోదర్‌లు శనివారం పరిశీలించారు. డీఈఓ సత్యనారాయణరెడ్డి ఆదేశం మేరకు ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మిర్యాల దామోదర్‌లు పాఠశాలను సందర్శించారు. గ్రామస్తులు పాఠశాలను తెరిపించాలంటూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు దుర్గం యాదమల్లు, ఎర్ర సోమిరెడ్డి పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్, సీపీఎం, దళిత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు
- క్షమాపణ చెప్పాలని డిమాండ్


భువనగిరి : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు


చౌటుప్పల్ : అమిత్‌షా ఫ్లెక్సీని దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

భువనగిరిటౌన్: అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్‌షా ను బర్తరఫ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు తొంట సత్యనారాయణ హాజరై మాట్లాడారు. సభ్యత్వ నమోదు జనవరిలోగా పూర్తి చేయాలని సూచించారు. అంతకు ముందు అంబేద్కర్ చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొడ్డు కృష్ణయ్య బండారు రవివర్ధన్ పానుగంటి యాదగిరి, కనకం శ్రీరాములు, నరాల కృష్ణ, అప్పయ్య నాయక్, రవీందర్ నాయక్, ఎర్రబెల్లి నాగమల్లు, పరుశరాములు,సుధాకర్, వేణు, స్వప్న ఉన్నారు.

చౌటుప్పల్ : బీఆర్.అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ వద్ద అమిత్ షా ఫ్లెక్సీని దహనం చేశారు.కార్యక్రమంలో నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మా, బోయ దేవేందర్, ఊదరి నర్సింహ్మా, ఊదరి శ్రీనివాస్, మొగుదాల రమేష్, ఎండి.కరీం, బాలకృష్ణ, వెంకటేష్, శ్రీనాథ్, సాయిలు, భార్గవ్, లింగస్వామి, రమేష్, ఏసు పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో....

కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యల పట్ల దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బోయ రామచంద్రం, ఊదరి వెంకటేష్, బోయ లింగస్వామి, నర్సింహ్మా, లింగస్వామి, సుందర్, శ్యామ్, శంకర్, శ్రీనివాస్, యాదయ్య, శంకరయ్య, సుధాకర్, మల్లయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమాన పరిచేలా మాట్లాడిన దేశ హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి గుడ్డేటి సుర్జీత్, రత్నం శ్రీకాంత్ డిమాండ్ చేశారు.మండలంలోని పంతంగి గ్రామ స్టేజి వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు భారత రాజ్యాంగంపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు.అమిత్‌షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతపై చేసిన వ్యాఖ్యాలను ఉపసంహరించుకుని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు చీరిక సంజీవరెడ్డి, డీవైఎఫ్‌ఐ నాయకులు నేరడి మహేష్,సిద్దగోని శ్రీకాంత్,సుక్క శ్రీకాంత్, రొడ్డ శ్రీకాంత్,బోయ సాయికిరణ్,బర్రె శేఖర్,బోయ నగేష్,సుక్క రాహుల్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దహనం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో శనివారం దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు భారత లవకుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి, కుక్క కుమార్, కొండమడుగు రాజు, పాంకుంట్ల బస్వయ్య, కొమ్ము లక్ష్మన్, కరగల్ల కుమార్, కె. ఎల్లస్వామి, నల్ల నాగేశ్, కుక్క భిక్షపతి, నరేశ్, సన్నీ, శ్రీను, జగన్, భాస్కర్, మీసాల గణేశ్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

పట్టణ కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పొనమోని కృష్ణ, అనిల్‌రెడ్డి, సాయికుమార్, కృష్ణ పాల్గొన్నారు.

రామన్నపేట : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్‌షాను కేంద్రమంత్రి వర్గంనుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, కందుల హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, నాగటి ఉపేందర్, మునుకుంట్ల లెనిన్,సత్యం పాల్గొన్నారు.

వైభవంగా పంబా ఆరట్టు మహోత్సవం


స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న కలెక్టర్ హనుమంతరావు తదితరులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 19వ మండల పూజ మహోత్సవంలో భాగంగా శనివారం పంబా ఆరట్టు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హనుమంతరావు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో పంబా ఆరట్టు నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ వాడ నుంచి అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపుగా ప్రధాన రహదారి మీదుగా వెళ్లారు. అనంతరం భువనగిరి పెద్ద చెరువు వద్ద అఖండ నవాభిషేకం, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, అర్చన, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్ అంజనేయులు, ఏవీ కిరణ్‌కుమార్, ఈరపాక నర్సింహ్మా, ఉపేందర్, ఎస్‌వీడీ గురుస్వాములు, మంచాల ప్రభాకర్,బెలిదే వెంకటేష్,పసునూరి నాగభూషణం, దిడ్డి సత్యం, చీకటిమల్ల రాములు, పాలకుర్తి వేణుమాదవ్, వెంకటరమణ పాల్గొన్నారు.


భువనగిరి పెద్ద చెరువులో నిర్వహిస్తున్న అఖండ నవాభిషేములు

ఒలింపియాడ్ టెస్ట్‌లో ప్రతిభ

రామన్నపేట : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పున్న రవికుమార్ కుమారుడు హర్షసాయి రామన్నపేట వివేకానంద హైస్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్నాడు. 1వ తరగతి నుంచే చదువులో రాణిస్తున్నాడు. గణితంలో ప్రతిభను చాటుతున్నాడు. గణితంకు సంబంధించి ఏ పోటీపరీక్షలు జరిగినా పాల్గొని ప్రతిభను కనబరిచేవాడు. 2023– 2024 విద్యా సంవత్సరంలో ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యాడు.

ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం


భూదాన్‌పోచంపల్లి : ధ్యానం చేస్తున్న మహిళలు


చౌటుప్పల్ : ధ్యానం చేస్తున్న విద్యార్థులు

భువనగిరిటౌన్ : ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ప్రతినిధులు అన్నారు. శనివారం రాచకొండ పోలీష్ పరేడ్ గ్రౌండ్‌తో పాటు, వివిధ ప్రాతాల్లో ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ఆర్గనైజేషన్ వలంటీర్స్ నిర్వహించిన మెడిటేషన్ లో పాల్గొన్నారు. నిత్యం ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ప్రతినిధులు రవి ఉప్పుల, గడ్డం శ్రీనివాస్, చింత బాలయ్య, భాస్కర్, లక్ష్మణ్, మహేష్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ ధ్యాన మందిరం, శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానం, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను శ్రీ రాజరాజేశ్వరీ ధ్యాన మందిరం మాతాజీ పూల లత వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, మార్కండేశ్వరస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, రుద్ర పాండురంగ శాస్త్రి, కటకం తుకారాం, రుద్ర చెన్నకేశ్వర్లు, విడెం చక్రపాణి, శెట్టి శ్రీనివాస్, బడుగు మహేశ్, పర్సం అంజమ్మ, మీన పాల్గొన్నారు.

ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలి

చౌటుప్పల్ రూరల్: ధ్యానం ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో భాగంగా ఉండాలని యోగా సాధకులు చినుకని యువరాజ్ అన్నారు.మండలంలోని పంతంగి ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు ధ్యానం ఉత్తమ మార్గమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లివాడ పాఠశాలలో..

రామన్నపేట : పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు, ఉధ్యాయులు పది నిమిషాల పాటు ధ్యానం చేశారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఘనీరాం మాట్లాడుతూ ధ్యానం అనేది అంతర్గత వికాసానికి, ఆత్మ సాక్షాత్కారానికి ఒక సాధనమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాంరెడ్డి, నిర్మల, హరికిషన్, జయశ్రీ, కృష్ణయ్య, భూపాల్, లలిత, మధుబాబు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పట్టణ కేంద్రంలోని ట్రినిటీ, కృష్ణవేణి, మల్లికార్జున హైస్కూల్‌లలో శనివారం ఘనంగా నిర్వహించారు. ధ్యానం విశిష్టతలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమాలలో ఎంఈఓ గురువారావు, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ ఉజ్జిని మంజుల, మల్లికార్జున స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి, కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ గుత్తా గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామ సమీపంలోని రాచకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ శిష్య బృందం ఆధ్వర్యంలో ఆర్‌ఐ శ్రీనివాస్ సమక్షంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రవి, బాలయ్య, వెంకటనరసింహారెడ్డి పాల్గొన్నారు.

రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి


చౌటుప్పల్ : నివాళులర్పిస్తున్న ఎంఈఓ తదితరులు


మోత్కూరు : బహుమతులు అందుకున్న విద్యార్థులు

చౌటుప్పల్ : గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శనివారం పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్, చందన స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ట్రినిటీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో గురువారావు మాట్లాడుతూ విద్యార్థులు రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండానే దేశం కోసం అడుగులు వేశారని కొనియాడారు. కాగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గణితానికి సంబంధించిన ప్రయోగాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమాలలో ఆయా పాఠశాలల నిర్వహకులు కేవీబీ.కృష్ణారావు, డాక్టర్ ఉజ్జిని మంజుల, అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయులు స్వప్న, పద్మ, గీత, రేణుక, అర్చన, జగదీశ్వరి, కవిత, రమ, దీప, శ్రీలత, లావణ్య, రవికుమార్ పాల్గొన్నారు.

సాధన హైస్కూల్‌లో..

భువనగిరి : పట్టణంలోని సాధన హైస్కూల్‌లో శనివారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాప్‌రెడ్డి ప్రిన్సిపాల్ జిట్టా సంగీత, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, రవి, స్వప్న తదితరులు ఉన్నారు.

మోత్కూరు : జిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవింద రాయుడు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చదువుకోవాలన్నారు. అనంతరం గణిత శాస్త్రం ఉపాధ్యాయులు ధర్మారం వెంకటయ్య, గూడూరు రవీందర్‌రెడ్డి, జినుకల ప్రవీణ్, జయ, రవికుమార్, స్వప్నను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్, అంజయ్య, లలితకుమారి, మంజూల, వెంకటాచారి, కవిత, లింగయ్య, ఉప్పలయ్య, వెంకటరమణ, శశికుమార్, రేవతి, శ్రావ్య పాల్గొన్నారు.

బీబీనగర్: గణిత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం గణిత మోడల్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రూప, గణిత ఉపాధ్యాయులు దివ్య, వాణి, ఉమ, రాణి, రూప, స్వాతి, చంద్రకళ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, లెక్చరర్లు

మోత్కూరు : మాదక ద్రవ్యాల మత్తులో పడి విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మోత్కూరు ప్రభుత్వ జూనియస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్ అన్నారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో తెలంగాణ కళా సాంస్కృతిక విభాగం జిల్లా బృందం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా, వినియోగంపై జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గంజాయి, సిగరెట్, మత్తు చాక్లెట్లు వినియోగిస్తే కలిగే అనర్థాలపై కళ్లకు కట్టినట్లుగా కళాకారులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.నర్సింహ్మారెడ్డి, మాదక ద్రవ్యాల నిరోదక కళాశాల యూనిట్ కమిటీ కన్వీనర్ సి.హెచ్.అంజయ్య, హెల్త్ ప్రతినిధులు రవీందర్, మునీందర్, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిరోదకంపై పోస్టర్లను ఆవిష్కరించారు.

ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం

భువనగిరి: పట్టణంలోని బంజారాహీల్స్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టిహారం ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు పలురకాల పౌష్టిహకారాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ,న్యాయవాదులు రాజిరెడ్డి, జి శంకర్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఆవుల వినోద్, కోడారి వెంకటేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలలో సహపంక్తి భోజనాలు


సహపంక్తి భోజనాలు చేస్తున్న విద్యార్థులు

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో భాగంగా విద్యాశాఖ ఆదేశాల మేరకు సహపంక్తి వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎలెందర్ రెడ్డి, కనకయ్య, విజయ్ కుమార్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ ఎస్ జ్యోతి పాల్గొన్నారు

నాయీ బ్రాహ్మణులను ఉద్యోగులుగా గుర్తించాలి


వినతిపత్రం ఇస్తున్న విప్ , నాయీబ్రాహ్మణులు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కల్యాణ కట్టలో పని చేస్తున్న నాయీ బ్రాహ్మణులను దేవస్థానం ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు శనివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య వినతిపత్రం అందజేశారు. దేవస్థానం కల్యాణకట్టలో పని చేస్తున్న 96మందిలో 63మంది పురుషులు, 33మంది మహిళలు ఉన్నారని, వీరందరిని ఆలయ ఉద్యోగులుగా గుర్తించి, ఉచిత వైద్య సదుపాయాలు, ఆరోగ్య బీమా, జీవిత బీమా కల్పించాలన్నారు.

గురుకుల పాఠశాలలో వైద్యశిబిరం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేశారు.ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాలల రిజనల్ కోఆర్డినేటర్ జి.శ్రీకాంత్,పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ,దివిస్ ప్రతినిధులు వంశీకృష్ణ,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ఉదయం 13వ వార్డుకు చెందిన యువకులు చెత్త వేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చింతకింది కిరణ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా 13వ వార్డుకు చెత్తసేకరణ ఆటోలు రావడంలేదని అన్నారు. తాము పడుతున్న ఇబ్బందులు అధికారులకు తెలియజేయడం కోసం మున్సిపల్ కార్యాలయం ఎదుట చెత్త వేశామని అన్నారు. కార్యక్రమంలో వనం సతీష్, సామల విజయ్, తడక క్రాంతికుమార్ ఉన్నారు.

పాఠశాలకు పరేడ్ డ్రమ్ బహూకరణ

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన ముక్కాముల శ్రీనివాస్ తన తండ్రి లింగయ్య జ్ఞాపకార్థం శనివారం రూ.10వేల విలువైన పరేడ్‌డ్రమ్, ఆటోమెటిక్ బెల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హనుమంతరావుఉపాధ్యాయులు రాజన్ బాబు, శ్రీనివాసరావు, గ్రామపెద్దలు పిట్ట రాంరెడ్డి, సోమనబోయిన వెంకటాద్రి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఉద్యమకారుల సంఘం నాయకులు కళ్లెం లక్ష్మారెడ్డి కోరారు. శనివారం హైదరాబాదులో ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాకారులతో నిర్వహిస్తున్న సదస్సుకు స్థానిక ఉద్యమకారులు, కళాకారులు బయలుదేరారు. కార్యక్రమంలో జోగు అంజయ్య, శీలం స్వామి, మారగోని శ్రీనివాస్, బత్తిని రవీందర్, బాలయ్య,పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట : రామన్నపేట ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఏటెల్లి శ్రీనివాస్, అధ్యక్షుడిగా కుకుడాల మహేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కొండ మల్లేశం, ఉపాధ్యక్షుడిగా ఎండీ గౌస్, సహాయ కార్యదర్శులుగా ముత్యాల రమేష్, మీర్జా అర్షద్‌బేగ్, కోశాధికారిగా బత్తుల గణేష్‌గౌడ్ ఆర్గనైజర్‌గా తెలుసూరి మల్లేశం సభ్యులుగా తఖియొద్దిన్, చంద్రశేఖర్, ఉపేందర్, యాదయ్య, సత్యం, క్రిష్ణ ఎన్నికయ్యారు.

కిడ్స్‌లో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

బీబీనగర్: మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్‌డమ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నా యి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటా ఆరోగ్యం –దేశానికి సౌభాగ్యం నినాదంతో పోచంపల్లి, బీబీనగర్, బొమ్మలరామారం మండలాల్లో ఈనెల 27నుంచి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

వలిగొండ : సీఎం కప్ 24 క్రీడోత్సవాల్లో భాగంగా

సంక్షిప్త సమాచారం

జిల్లా స్థాయి బాలికల ఖోఖో పోటీల్లో మండలంలోని లోతుకుంటలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ రహిసున్నీసా బేగం శనివారం తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని బీజేపీ పార్టీ జాతీయ కారవ్యర్గ సభ్యుడు పేరాల చంద్రశేఖర్ అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు రత్నపురం బలరాం పడమటి జగనోహ్మన్‌రెడ్డి, చందా మహేందర్‌గుప్తా, విజయభాస్కర్‌రెడ్డి, ఉమాశంకర్‌రావు, వైజయంతి పాల్గొన్నారు.

చెకుముకి పోటీలో ప్రథమ స్థానం

గుండాల : మండలంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మలిపెద్ది విజయ్‌వర్దన్‌రెడ్డి మండల స్థాయి చెకుముకి పోటీలో ప్రథమ స్థానం సాధించాడు. ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గణిత శాస్త్రంలో, చెకుముఖి టాలెంట్ టెస్టులో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు.

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల తీరుపై ఖండన

మోత్కూరు : అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల తీరును యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ తీవ్రంగా ఖండించారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఆయన వెంట అన్నెపు నర్సింహ, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య ఉన్నారు.

పేరెంట్స్‌కు క్రీడా పోటీలు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని గజేఎంజే ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదుండ్రలకు స్కూల్ మైదానంలో క్రీడాపోటీలు నిర్వహించామని ప్రిన్సిపాల్ జయ భార్గవి తెలిపారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించారు. కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, గ్లాస్ కలెక్టింగ్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పుష్ప, మాధవి, శ్రుతి, ఉమాదేవి, రేణుక, శ్రావణి, పద్మ, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాజాపేట : సీఎం కప్ 2024 పోటీల్లో వాలీబాల్ అండర్ 18 విభాగం నుంచి మండలంలోని పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు ఎంఈఓ చందా రమేష్, సీజీఎఫ్ మండల కార్యదర్శి మధు శనివారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయిపోటీల్లో ప్రతిభ కనపరిచినందుకు గాను పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన రెడ్డబోయిన సాహితి, గొడుగు మనుషను ఎంపిక చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా తరపున ఈ నెల 23 నుంచి జిరిగే రాష్ట్ర స్థాయిపోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఎంఈఓ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు

బొమ్మలరామారం: కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చిత్రపటాన్ని కించపరిచేలా ప్రవర్తించిన భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో చిమ్ముల రవీందర్ రెడ్డి,గుండ్ల గోపాల్ గౌడ్, ముక్కెర్ల గణేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బొమ్మలరామారం: మండలంలోని బండకాడిపల్లి గ్రామానికి చెందిన బోనాల మల్లయ్య రెండు రోజుల క్రితం తాటి చెట్టు పైనుంచి కింద పడడంతో గాయాలయ్యాయి.హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లయ్యను మాజీ ఎమ్మెల్యే సునీత శనివారం పరామర్శించారు.

ఆర్థికసాయం అందజేత

బీబీనగర్: మండలంలోని మాదారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సందెల శారద భర్త ఇటీవల మృతిచెందాడు. వారి కుటుంబాన్ని శనివారం రేషన్ డీలర్ల సంఘం నాయకులు పరామర్శించి రూ.50 వేల నగదు అందజేశారు.కార్యక్రమంలో సంఘం నాయకులు రాజయ్య, శంకర్, దర్శన్‌రెడ్డి, సంజీవరావు, లక్ష్మిబాలన్ పాల్గొన్నారు.